# విధిని గెలుచుట ఎవరితరమా

రచన: శ్రీ వద్దిపర్తి సూర్యనారాయణ

సుధాకర్, వసంతా చిన్నప్పటినుండి ఒకరంటే మరొక రికి ఎంతో అభిమానం. ఇద్దరూ కాలేజిలో చదువుకుంటున్నారు. వారి అభిమానం వయసుతోపాటు ప్రేమగా మారింది.

అయితే వారి తల్లిదండ్రులు వాళ్ళ ప్రేమజూచి వారిద్దరిని ఒకటిచేయాలని నిర్ణయించుకొన్నారు. సుధాకర్, వసంతా ఇద్దరు చూడ ముచ్చటిజంట అని ఊళ్లోవాళ్ళందరు అనుకుంటూయున్నారు.

ఆ మాటలకు సుధాకర్, వసంతా ఒకరినొకరు చూసుకొని నవ్వుకొనేవారు. పెళ్ళి నిశ్చయమయినదని తెలియగానే ఆనందంగా షికార్లకని, సినిమాలకని తిరిగేవారు.

'వారిని అడ్డగించేవారు కాని, అడ్డం చెప్పేవారుగానీ ఎవరూ లేకపోవడంవలన ....

రెండుకుటుంబాలు మంచి సన్నిహితంగా, రాకపోకలు, ఇచ్చి పుచ్చుకోడం ఎక్కువయింది.'

ఎంతో ఆనందంగా భావిజీవితంమీద ఎన్నో ఆశలు పెట్టుకొన్న వసంత, సుధాకరలకు ఆనందం ఎంతోకాలం నిలువలేదు. విధి తిరగబడ్డది. దానివల్ల సుడిగుండంలాగ రెండు కుటుంబాలమధ్య మాట పట్టింపులు రావడం జరిగింది. దానిఫలితంగా పట్టుదలలు పెరిగాయి. రాకపోకలు బందయిపోయాయి. దానిఫలితంగా, అయింటిమీద కాకి ఈఇంటిమీదకు వాలకూడదు. అంతవరకు వచ్చింది.

సుధాకర్, వసంతలు ఒకరినొకరు కలుసుకోరాదని అన్న అంక్షలు విధించబడ్డాయి. ఒకరిని మరొకరు వదలి వుండలేకపోయినా విధిచే ఎటో ఓడిపోయారు. తత్ఫలితంగా ఇద్దరకు వేరేసంబంధాలుచూసి పెళ్ళిచేసారు, దాని ఫలితంగా ఆ చిన్నారిజీవితాలు. మనసులేని దాంపత్యంలో బంధించబడ్డారు.

వసంతను పెళ్ళి చేసుకొన్నవరుడు, సుధాకర్ ప్రాణ స్నేహితుడు రాజు.

పెళ్ళికిముందు, వసంత ప్రేమసంగతిని తెలుసుకొని, ఆతరువాత ఆమెను బాధ పెట్టసాగెను. ఒకనాడు ఆసంగతి తెలిసి, సుధాకర్, రాజు ప్రయివేటుగా పార్కుదగ్గరకి తీసుకొనివెళ్ళి నిలదీసి అడిగాడు.

రాజూ, నువ్వు ఏం మాట్లాడుతున్నావు, నీకు తెలియదు, నీభార్యకు నీఆప్యాయత అనురాగం పంచుకొనేఅర్హత లేదా?

'కుమారకంఠం ప్రతిధ్వనించింది. ఎందుకు ఆమెను బాధపెడతావు,'

'దానికి రాజు, సుధా నీకు. ఆవిషయం తెలియదురా.'

పెళ్ళికిముందు ఆ: ఎవరినో ప్రేమించింది. ఆసంగతి ఈమధ్య తెలిసింది. అందుకు నామనస్సు ఒప్పుకోలేదురా, సుధా అని అన్నాడు.

నాకు విషయం పూర్తిగా తెలుసు రాజు! అసలుసంగతి నీకు తెలియదు, నాకుమాత్రమే!

'అంటే,' అన్నాడు రాజా.

బంగారంలాంటి నీబదుకు పాడుచేసుకోకు. అందం, గుణం, నెమ్మదిగలిగిన వసంతలాంటి భార్యను పొందడానికి నీవు చాల పెట్టిపుట్టావు. అంతేకాదు. నీవు అదృష్టవంతుడవు. విధి నీకు వక్రించింది.

నీభార్య ఎప్పుడో ఎవర్నో ప్రేమించిందనికాదు. నువ్వు ఆలోచించవలసింది. ఇపుడు నిన్ను ప్రేమిస్తుందా లేదా?

నేను ప్రేమించాను ఒక అమ్మాయిని. కానీ నా ప్రేమ విఫలమైనది, అందుకు నేను వేరే అమ్మాయిని పెళ్ళి చేసుకొన్నాను. అయినా ఆమెను నీలాగ భావించలేదా? స్త్రీ హృదయం తెలుసుకొని మెలగాలి. ఆమెను నీవు ఆరాధించాలి. ప్రేమించాలి, సౌశీల్యతోటి స్వీకరించాలి గావి, ఆమెబ్రతుకులు నరకంచేసి, నీకాపురం పాడుచేసుకుంటావా, ఇదేనా నీ చదువుకున్న విజ్ఞానం.

నాకు - నేను ప్రేమించిన అమ్మాయి నాకు దక్కలేదని కాంక్షతో నాభార్యను బాధపెట్టానా? చూడు, మా యింటికి రా! ఎప్పుడూ మేము హాయిగా ఉంటాము. అంతేగాని, నీలాగ సంసారం పాడుచేసుకోము!

సుధాకర్ నీవు మొట్టమొదట ప్రేమించిన ఆమె ఎవరో అని అడిగాడు రాజు.

'ఆమె ఎవరో కాదు, నీభార్య 'వసంత' అనగానే నిర్ఘాంతపోయాడు రాజు.'

కొంతసేపటికి, సుధాకర రాజు భుజంమీద చేయివేసి, రాజు నీ పెళ్ళి అయినదగ్గరనుండి వసంత నాకు తోబుట్టువుతో సమానము. ఆమెకూడ నన్ను అలాగే భావిస్తాది. ఎందుచేతఅంటే, ఆమె గుణవంతురాలు. చదువుకొన్నది. కావలిస్తే పరిశీలించు. అమాటలకు రాజు సుధాకర ముందుగా నాకీవిషయం తెలియదురా. నీవంటి మంచిమనిషిని ప్రేమించిన నా వసంత అదృష్టవంతురాలు. నేను ముందు జరిగింది తెలుసుకొని, వేరే ఎవరో అనుకొని, అపార్థం చేసుకొన్నాను. నన్ను క్షమించు అన్నాడు రాజు,